PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

మంగళవారం 10-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 188 | WWW.MEKARTHI DINAPATRIKA.COM



జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083






# భారత్ విశ్వ విజేత



## టి 20 ఫైనల్స్‌లో అద్భుత గెలుపు

- 2007, 2024 తర్వాత మూడోసారి టీ20 ప్రపంచకప్ కైవసం చేసుకున్న భారత్
- పొట్టి కప్‌ను డిఫెండ్ చేసుకున్న తొలి జట్టుగా టీమిండియా ప్రపంచ రికార్డు
- ఫైనల్లో న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో ఘన విజయం
- బ్యాటింగ్‌లో సంజూ శాంసన్ (89), బౌలింగ్‌లో బుమ్రా (4/15) అద్భుత ప్రదర్శన
- అహ్మదాబాద్ వేదికగా 255 పరుగుల భారీ స్కోరు నమోదు చేసిన భారత్

### మహిళల ఆర్థిక సాధికారతకు

# ‘స్వయం ఏపీ’ బ్రాండ్



– మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు నాయుడు – డ్వాక్రా ఉత్పత్తులకు జాతీయ అంతర్జాతీయ బ్రాండింగ్ కోసం ‘స్వయం ఏపీ’ ప్రారంభం – మహిళల ఆర్థికాభివృద్ధికి రూ.10,102 కోట్ల మెగా చెక్కు అందజేత – మహిళలకు 33శాతం రాజకీయ రిజర్వేషన్లు రాబోతున్నాయి – రూ. 10,102 కోట్ల రుణాలు అందజేసిన సీఎం చంద్రబాబు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతి రాజధాని ప్రాంతంలోని రాయపూడివద్ద నిర్వహించిన రాష్ట్ర స్థాయి వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

### ఉక్కు మహిళ సోనియాగాంధీ సంకల్పంతోనే

# తెలంగాణ వచ్చింది

– మహిళల ఆర్థిక శక్తిని పెంచాలనేదే మా లక్ష్యం.. విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తాం
– దేశంలో ఏ పదవైనా మహిళలకు ఇచ్చిన పార్టీ కాంగ్రెస్



– దేశంలో మహిళల శ్రమకు గుర్తింపు, తగిన ఫలితం లేదు
– మహిళల ఆర్థిక శక్తి పెరిగినప్పుడే ఆ దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది
– ప్రజాభవన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలో సీఎం రేవంత్రెడ్డి ఉక్కు మహిళ సోనియాగాంధీ సంకల్పంతోనే తెలంగాణ వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి వ్యాఖ్యానించారు.

మహిళలకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆదివారం ప్రజాభవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సీఎం రేవంత్రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు హాజరయ్యారు.

### లక్ష్యాలు సాధించాలంటే

# త్యాగాలు చేయాలి



జీవితంలో ఉన్నత లక్ష్యాలు సాధించాలంటే కష్టపడటమే కాకుండా త్యాగాలు కూడా చేయాల్సి ఉంటుందని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని వైటీసీ భవనంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మహబూబ్ నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ సంయుక్తంగా..

### మహిళా రైతులను


# ప్రోత్సహిస్తాం



రాష్ట్రంలో మహిళా రైతులను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మెగా రైతు మేళా–2026ను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి తుమ్మల ప్రారంభించారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళలపై నేరాలు పెరిగాయి

– మహిళా దినోత్సవం రోజే కాదు.. రోజూ మహిళలను గౌరవించాలి – తండ్రి, అన్న ఇలా అందరూ తక్కువ చేసేవారే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు.



రోజూ మహిళలను గౌరవించాలని అన్నారు. పెద్ద కులం, చిన్న కులం అనేవి ఏమీ లేవు.. మహిళలంతా సమానమే అని చెప్పారు. మహిళ ఏ ఇంట్లో పుట్టినా సరే.. వివక్ష కామన్ కొనసాగుతూ వచ్చింది. తండ్రి, అన్న, భర్త ఇలా అందరూ మహిళలను తక్కువ చేసేవారే. మహిళలు లేకపోతే సృష్టే జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత లేదు అని విషయాన్ని అందరు మర్చిపోయారు అని కవిత గుర్తుచేశారు. అంతెందుకు.. మహిళలు లేకుండా అసలు తెలంగాణ ఉద్యమమే లేదని కీలక వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ సాధనలో మహిళల పాత్రే కీలకమని చెప్పారు.

# సంపాదకీయం

## అహింసా ప్రవక్త ఆకుపచ్చని ఆలోచనలు

మన మహాత్ముడు అహింసా ధర్మ ప్రవక్త మాత్రమే కాదు, హరిత ద్రష్ట కూడా. ఇంచుమించు మూడు దశాబ్దాల క్రితం గాంధీజీ రచనల సంకలనం 'ఇండస్ట్రియలైజ్ అండ్ పెరిష్' చదువుతుండగా అందులోని కొన్ని వ్యాఖ్యలు నన్ను అమితంగా ఆకట్టుకున్నాయి. 'పాశ్చాత్య ప్రపంచం వలే పారిశ్రామికీకరణకు భారత్ పూనుకోవడాన్ని భగవంతుడు అడ్డుకోవాలి. ఒక చిన్న ద్వీప రాజ్య (ఇంగ్లాండ్) ఆర్థిక సామ్రాజ్యవాదం శృంఖలాలలో ప్రపంచం నేడు నలిగిపోతోంది. ముప్పై కోట్ల మందికి పైగా జనాభా ఉన్న ఒక దేశం ఇంగ్లాండ్ తరహా ఆర్థిక దోపిడీకి పూనుకుంటే అది ప్రపంచంపై మిడతల దండు దాడే అవుతుంది' (ఈ వ్యాఖ్యలు తొలుత 20, డిసెంబర్, 1928 'యంగ్ ఇండియా' సంచికలో ప్రచురితమయ్యాయి). పర్యావరణ ఉద్యమాల వెలుగులో ఈ వ్యాఖ్యలను పరిశీలిస్తే అవి మరింతగా అర్థమవుతాయి. సహజవనరుల సాంద్ర, ఇంధన సాంద్ర పారిశ్రామికాభివృద్ధి విపరీత పోకడలకు వ్యతిరేకంగా గాంధీ చేసిన హెచ్చరికే ఆ వ్యాఖ్యల సారాంశం.మనుషుల దురాశా తత్వ విమర్శకుడుగా, వికేంద్రీకృత, గ్రామ--కేంద్రిత (తత్కారణంగా తక్కువ విధ్వంసకరమైన) ఆర్థిక వ్యవస్థ ప్రతిపాదకుడుగా, హానికరమైన, వినాశకరమైన ప్రభుత్వ విధానాలపై అహింసాయుత పద్ధతులలో పోరాట పథనిర్ణేతగా గాంధీ తమకు స్ఫూర్తిప్రదాత అని పర్యావరణ ఉద్యమాలు నొక్కి చెప్పుతున్నాయి. మన దేశ ప్రజలలో పర్యావరణ చైతన్యాన్ని రగిలించి, పెంపొందించిన చిప్కో, నర్మదా బచావో ఉద్యమాలను నిర్వహించిన వ్యక్తులు గాంధేయవాదులే. ఆలోచనలోనూ, కార్యాచరణలోనూ తాము గాంధీజీ అడుగుజాడల్లో నడుస్తున్నామని వారు స్వయంగా చెప్పుకున్నారు. పాశ్చాత్య పర్యావరణ వేత్తలు మహాత్ముడిని తమ మార్గదర్శిగా అంగీకరించారు. 'స్మాల్ ఈజ్ బ్యూటిఫుల్' అని ఘోషించిన ఆర్థికవేత్త ఇ.ఎఫ్ షూమాకర్ (1911--77) జర్మన్ గ్రీన్ పార్టీ సైద్ధాంతికవేత్తలు గాంధీ హరిత వివేచన ప్రభావితులే. కాలానికి ముందే ప్రభవించిన పర్యావరణవేత్తగా గాంధీజీ విశిష్టతను ధ్రువీకరించి, దృఢపరచడమే నా యీ వ్యాస లక్ష్యం. ఇందులో భాగంగా, మన ప్రస్తుత ఆందోళనలను ఎంతో ముందుగానే ఊహించిన ఆయన ఆలోచనలలోని కొన్ని ఇతర అంశాలను ప్రస్తావించదలుచుకున్నాను. మరీ ముఖ్యంగా వృక్షజాలం ప్రాముఖ్యత, ధరిత్రికి ఆకుపచ్చ ఆచ్ఛాదనం ఆవశ్యకత గురించి ఆయన చేసిన (ఎవరికీ పెద్దగా తెలియని) కొన్ని వ్యాఖ్యలను విపులంగా ప్రస్తావిస్తాను. 1925 డిసెంబర్‌లో గుజరాత్‌లోని కచ్ ప్రాంతానికి గాంధీ వెళ్లారు. అదొక ఎడారి సీమ. ఆయన ఆతిథేయి జయకృష్ణ ఇంద్రాజీ ('గుజరాత్ రత్నం'గా ఇంద్రాజీని గాంధీ అభివర్ణించారు). 1849లో జన్మించిన జయకృష్ణ స్వీయ శిక్షణతో రూపొందిన వృక్ష శాస్త్రవేత్త. పోర్‌బందర్ సంస్థాన ఉద్యోగి (ఇదే సంస్థానాధిపతులకు గాంధీ పూర్వీకులు కూడా తమ సేవలందించారు). ధరిత్రికి అద్భుత శోభను సమకూర్చే వృక్ష సంపదపై భారతీయులలో ఆసక్తి కొరవడడం గాంధీజీ మిత్రునికి ఆశ్చర్యం గొలిపింది. ఆయన ఇలా వ్యాఖ్యానించారు: 'ఈ దేశంలోని అపార, వైవిధ్య పూరితమైన వృక్ష జగత్తు గురించి యూరోపియన్లు విపులంగా రాశారు. మరి నా దేశస్తులకేమో తమ గృహావరణంలోని మొక్కల గురించి గానీ తమ కాళ్లకింద నలిగిపోతున్న గడ్డి మొక్కల గురించి తెలిసింది దాదాపుగా పూజ్యం'.జయకృష్ణ ఆతిథ్యంలో గడిపిన అనంతరం గాంధీ ఇలా రాశారు: 'బర్దా కొండ ప్రాంతాల్లోని ప్రతీ చెట్టు గురించీ, ప్రతీ ఆకు గురించి జయకృష్ణకు బాగా తెలుసు. మొక్కల పెంపకంలో ఆయనకు సంపూర్ణ విశ్వాసం ఉన్నది. ఆ కార్యక్రమానికి ఆయన అధిక ప్రాధాన్యమిస్తున్నారు. మొక్కలను నాటి పెంచడం ద్వారా అనేక సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఆయన విశ్వసిస్తున్నారు ఈ విషయంలో ఆయన ఉత్సాహం, నమ్మకం అపూర్వమైనవి. ఆయన సహచర్యంలో అవి నాకూ సంక్రమించాయి'.జయకృష్ణ ఒక అందమైన ప్రదేశంలో గాంధీ చేత ఒక మొక్కను నాటించారు. 'ఇదే కచ్‌లో నేను నిర్వహించిన ఆనందదాయకమైన, ప్రయోజనకరమైన పని' అని మహాత్ముడు రాశారు. జయకృష్ణ చేస్తున్న కృషి గాంధీకి దక్షిణాఫ్రికా పట్టణం ఒక దానిలో తాను స్వయంగా చూసిన మార్పులను జ్ఞప్తికి తెచ్చింది. మహాత్ముడు ఇలా రాశారు: 'జోహాన్నెస్‌బర్గ్ కూడా ఇటువంటి ప్రాంతమే. అక్కడ ఒకప్పుడు గడ్డి మినహా ఏమీ పెరిగేది కాదు. అక్కడ ఒక భవనం కూడా ఉండేది కాదు. నలభై ఏళ్ల వ్యవధిలో అదొక స్వర్ణనగరంగా అభివృద్ధి చెందింది. అంతకు ముందు ఒక బకెట్ నీటి కోసం పన్నెండు అణాలు చెల్లించేవారు. కొన్ని సందర్భాలలో సోడా --నీటినీ కొనుక్కునేవారు. సోడా నీటితోనే తమ ముఖాలు, చేతులు కడుక్కునే సందర్భాలు కూడా ఉండేవి. ఇప్పుడు అక్కడ నీరు ఉన్నది, చెట్లు ఉన్నాయి. బంగారు గనుల యజమానులు మొదటి నుంచీ ఆ ప్రాంతాన్ని హరిత ప్రదేశంగా అభివృద్ధిపరిచేందుకు ప్రాధాన్యమిచ్చారు. దూర ప్రాంతాల నుంచి తీసుకువచ్చి నాటి, పెంచిన మొక్కలతో అక్కడ వర్షపాతం కూడా పెరిగింది. అడవులను నరికివేసిన చోట వర్షపాతం తగ్గడమూ, అడవులను అభివృద్ధిపరిచిన చోట వర్షపాతం పెరగడమూ సహజ ఉదంతాలు కదా'.కొన్ని సంవత్సరాల అనంతరం సబర్మతీ ఆశ్రమంలో ఒక రోజు రాత్రి గాంధీ కోరికపై తుమ్మ చెట్టు కొమ్మలను తీసుకువచ్చారు. 'వాటి చిన్ని ఆకులు అన్నీ నిద్రపోతున్నాయి' అని మహాత్ముని శిష్యురాలు మీరా బెన్ వ్యాఖ్యానించారు. దానిపై గాంధీ ఇలా ప్రతిస్పందించారు: 'చెట్లు కూడా మనలాంటి ప్రాణులే. మన మాదిరిగానే అవీ ఊపిరి పీలుస్తాయి, ఆహారం తింటాయి, నీళ్లు తాగుతాయి. మన మాదిరిగానే వాటికి కూడా నిద్ర పోవలసిన అవసరం ఉన్నది. రాత్రిపూట విశ్రాంతి తీసుకుంటున్న చెట్టు కొమ్మలు నరికి వేసి వాటి ఆకులు తెంచుకోవడం చాలా క్రూరమైన పని'. అలా రాత్రిపూట విశ్రమిస్తున్న చెట్టు కొమ్మలను తీసుకురావడం గాంధీకి చాలా బాధ కలిగించిందని మీరా బెన్ రాశారు. ఇంకా ఈ విషయమై ఇంగ్లీష్, గుజరాతీ భాషలలో ఏక కాలంలో ప్రచురితమైన ఒక వ్యాసంలో గాంధీ ఇలా రాశారు: 'కసాయివాడు కూడా కొంత మేరకు మానవీయ దృష్టితో వ్యవహరిస్తాడు. గొర్రె మాంసం తినడానికి ఇష్టపడే వ్యక్తి రాత్రిపూట నిద్రపోతున్న గొర్రెల మందను సంహరించడు. జంతువులు గానీ, మొక్కలు గానీ సృష్టిలోని ప్రాణులు అన్నిటి పట్ల మనం సమదృష్టితో వ్యవహరించాలి. కేవలం తన ఆనందానికే ప్రాధాన్యమిచ్చి, ఇతర ప్రాణుల శ్రేయస్సును పట్టించుకోనివాడు మనిషి కాడు. ఆలోచనారహితుడు'.సహజ వనరుల వినియోగంలో సంయమనం అవసరమని స్పష్టం చేసిన తరువాత భారతీయ సంస్కృతిలో చెట్టూ చేమకు గల సమున్నత స్థానాన్ని గాంధీ ప్రశంసించారు. ఆయన ఇలా రాశారు: 'వృక్షాలు, ఇతర చైతన్యశీల జీవులను పరిపూర్ణంగా గౌరవించే తత్వాన్ని భారతీయులు అలవరచుకున్నారు. అడవిలోని ప్రతీ చెట్టు వద్దకు వెళ్లి దమయంతి తన బాధను చెప్పుకున్న తీరును కవి వర్ణించాడు. శకుంతలకు పూల మొక్కలు, ఫల వృక్షాలే కాదు పక్షులు, జంతువులు కూడా ఆత్మీయ నేస్తాలే. అత్తవారింటికి వెళ్లే సందర్భంలో వాటినుంచి దూరమవుతున్నందుకు ఆమె ఎంతగా పరితపించిందో కాళిదాస మహాకవి హృద్యంగా అభివర్ణించాడు'. ఈ సందర్భంగా, చెట్ల ప్రాధాన్యాన్ని వివరిస్తూ నవీన పర్యావరణవేత్త ఒకరు అన్న మాటలను పేర్కొనడం సముచితంగా ఉంటుంది. 'వాతావరణంలోని బొగ్గు పులుసు వాయువును వేరుచేసే సామర్థ్యం వృక్షాలకు స్వతస్సిద్ధమైనది.

# మహిళల శక్తి సమాజాన్ని మార్చగలదు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్ లోని కుమరం భీం ఆదివాసి భవన్లో ఆదివారం ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు దామోదర రాజనర్సింహ, సీతక్క ముఖ్య అతిథులుగా హాజరై పలు మహిళా సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు 30 రకాల ఉచిత ఆరోగ్య పరీక్షలను మంత్రులు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మంత్రులు స్వయంగా మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అలాగే బస్ స్టేషన్లు, రద్దీ ప్రాంతాల్లో శిశువులకు పాలిచ్చేందుకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. ఈ గదుల నమూనాను మంత్రులు సీతక్క దామోదర రాజనర్సింహ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గర్భాశయ క్యాన్సర్

న వారికి ఆరోగ్యం, ఆర్థిక స్వావలంబన కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం మంత్రులు సీతక్క, దామోదర నివారణ కోసం కౌమార బాలికలకు హెచ్పీవీ టీకా వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అక్కడ బాలికలకు ధైర్యం చెప్పి మంత్రులు స్వయంగా టీకాలు వేయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ఆన్లైన్ పోర్టల్ "మహిళా వసతి" ను మంత్రులు సీతక్క, దామోదర రాజనర్సింహ ఆవిష్కరించారు. అలాగే "ఇందిరా మహిళా శక్తి అచీవ్మెంట్స్" పుస్తకాన్ని మంత్రి సీతక్క విడుదల చేశారు. కార్యక్రమంలో వినూత్న వ్యాపారాలతో రాణిస్తున్న 31 మంది మహిళలను మంత్రి సీతక్క ఘనంగా సన్మానించి, వారికి రూ.25,000 చొప్పున ఆర్థిక ప్రోత్సాహక చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళలే సమాజానికి మూలాధారం అని పేర్కొన్నారు. ఒకప్పుడు మహిళలకు ఓటు హక్కు కూడా లేకపోయినా పోరాటాల ద్వారా తమ హక్కులను సాధించుకున్నారని తెలిపారు. అవకాశం ఇస్తే మహిళలు పంట పొలాల నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు. పంట పొలాల్లో 80 శాతం పనిని మహిళలే చేస్తారని పేర్కొంటూ, ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. మహిళలు అందరి గురించి ఆలోచిస్తారని కానీ తమ ఆరోగ్యం గురించి పట్టించుకునే సమయం ఉండదని, అందుకే మహిళా సంఘాల సభ్యులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని మంత్రి వివరించారు. ముందుగానే వ్యాధులను గుర్తించి వైద్య సదుపాయాలు అందించడమే లక్ష్యమని చెప్పారు. మహిళా సంఘాల ద్వారా లోన్లు అందించి పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. హైటెక్ సిటీలో వందల కోట్ల విలువైన మార్కెట్ను మహిళా సంఘాలకు అప్పగించినట్లు చెప్పారు. మహిళలు ఇప్పపువ్వు లడ్డూల నుంచి రైస్ మిల్లుల నిర్వహణ, సోలార్ ప్లాంట్ల వరకు వ్యాపారాల్లో ముందుకు వస్తున్నారని తెలిపారు. మేడారం జాతరలో 565 మహిళా సంఘాలకు దుకాణాలు ఏర్పాటు చేసి, రూ.6 కోట్ల పెట్టుబడితో రూ.3.5 కోట్లకు పైగా లాభాలు సాధించారని మంత్రి తెలిపారు. ఒకప్పుడు చిన్నచిన్న వ్యాపారాలు చేసిన మహిళలు ఇప్పుడు సంపద సృష్టికర్తలుగా ఎదుగుతున్నారని అన్నారు. మహిళలు బాల్య వివాహాలను అడ్డుకోవాలని, అమ్మాయిలకు న్యాయం జరిగేలా మహిళా సంఘాలు ముందుండాలని పిలుపునిచ్చారు. వచ్చే మహిళా దినోత్సవానికి వేలాది మంది మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడం సమాజ అభివృద్ధికి కీలకమని అన్నారు. మహిళా సంఘాలపై బ్యాంకులకు ఎంతో విశ్వాసముందని, వారు తీసుకున్న రుణాలను 98 శాతం తిరిగి చెల్లిస్తున్నారని తెలిపారు. మహిళల ఆరోగ్యం బాగుండాలని ప్రభుత్వం భావిస్తోందని, అందుకే స్వయం సహాయక సంఘాల సభ్యులందరికీ 30 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. వచ్చే మూడు నెలల్లో ఈ పరీక్షలను పూర్తిచేసి, మహిళలకు డిజిటల్ ఆరోగ్య కార్డులను అందజేస్తామని వెల్లడించారు. అమ్మాయిల బంగారు భవిష్యత్తు కోసం హెచ్పీవీ టీకాను అందిస్తున్నామని, ప్రతి గ్రామంలో మహిళా సంఘాలు ఈ టీకా గురించి అవగాహన కల్పించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, క్రిస్టినా చోంగు, అనితా రామచంద్రన్, దివ్య దేవరాజన్, శృతి ఓజా, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నరేంద్ర కుమార్, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు శుభవార్త

**- యాంత్రీకరణ పథకంలో సబ్సిడీ సొమ్ము ఇక నేరుగా రైతుల ఖాతాల్లోకే..**

**- అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల**

తెలంగాణలో రాబోయే ఖరీఫ్ సీజన్ సన్నద్ధతపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక సమీక్ష నిర్వహించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పలు రకాలు చర్యలు తీసుకుంటోంది. దీనిలో గతంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులు కొనుగోలు చేసే ట్రాక్టర్లు, ఇతర యంత్రాలపై వచ్చే 40 శాతం సబ్సిడీ నేరుగా కంపెనీలకు వెళ్లేది. దీనివల్ల నిధుల వినియోగంలో పారదర్శకత లోపిస్తోందని భావించిన ప్రభుత్వం, ఇకపై ఆ సబ్సిడీ మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకే (డిబిటి) జమ చేయాలని నిర్ణయించింది. దీనివల్ల రైతులకు తమకు నచ్చిన నాణ్యమైన పనిముట్లను ఎంచుకునే స్వేచ్ఛ కలగడమే కాకుండా... దళారుల ప్రమేయం తగ్గుతుంది. రాబోయే వానాకాలం (ఖరీఫ్) సీజన్లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 60.60 లక్షల హెక్టార్లలో పంటలు సాగయ్యే అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. సాగు విస్తీర్ణం పెరగనున్న నేపథ్యంలో.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. విత్తనాలు వేసే సమయానికి ఎరువుల కొరత రాకుండా, ఇప్పటి నుంచే బఫర్ స్టాకన్ను జిల్లాల వారీగా సిద్ధం చేయాలని సూచించారు. నేల సారాన్ని పెంచేందుకు రైతులకు అవసరమైన పచ్చిరొట్ట విత్తనాలను ఏప్రిల్ నెలాఖరులోపు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ ఆధునీకరణలో భాగంగా ప్రతి గ్రామంలోని రైతు వేదికల ద్వారా రైతులకు వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు సిద్ధం అవుతున్నారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు నేరుగా పొలాల్లోకి వెళ్లి రైతులకు సలహాలు ఇచ్చేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే.. డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా ఏ పంట ఎంత విస్తీర్ణంలో ఉందో ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించి, దానికి అనుగుణంగా మార్కెటింగ్ సదుపాయాలను కల్పించనున్నారు. ఈ వినూత్న మార్పుల ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే కాకుండా.. ప్రభుత్వ రాయితీలు అర్హులైన ప్రతి రైతుకూ సక్రమంగా అందేలా మంత్రి తుమ్మల పటిష్టమైన యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్నారు.

# జనగణనకై ఢిల్లీలో ఉద్యమం

**- జాతి జనగణనలో బీసీ కుల గణన చేపట్టాలనీ ఈనెల 23న బీసీల చలో ఢిల్లీ**

**- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి**

ఏప్రిల్ ఒకటో తేదీ నుండి దేశవ్యాప్తంగా మొదలుకానున్న జాతి జనగణన లో బీసీ కులగనన పట్టాలనీ, తెలంగాణ రాష్ట్రంలో చేసిన బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని పార్లమెంట్ లో ఆమోదించాలనే ప్రధాన డిమాండ్ తో మార్చ్ (ఈనెల 23న బీసీల చలో ఢిల్లీ చేపట్టినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీల చలో ఢిల్లీ సందర్భంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఒక రోజు భారీ ధర్నా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. కొన్ని దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా సమగ్ర కులగలను చేపట్టాలని బీసీలు ఉద్యమాలు చేపడితే కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి ఏప్రిల్ 30, 2025న జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో జాతీ జన గణనలో సమగ్ర కులగన చేపడతామని ప్రకటించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం తాము ప్రకటించినట్లు గాని వచ్చే నెల ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి దేశవ్యాప్తంగా జాతీయ చేపడుతుందని మొదటి దపాలో కుటుంబ ఇంటి లెక్కలు తీస్తుందని, ఇందులో 33 ప్రశ్నలను రూపొందించి అందులో ఎస్సీ ఎస్టీ కుటుంబాలు ఎన్ని అడిగిన కేంద్ర ప్రభుత్వం బీసీ కుటుంబాల సంఖ్యను విస్మరించడం చాలా బాధాకరమన్నారు ఇండ్ల లెక్కింపులో కూడా బీసీ ఇండ్లను లెక్కించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు పెంచదు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టం నీ కేంద్ర ప్రభుత్వానికి పంపించి సంవత్సరాల కాలం గడిచినప్పటికీ ఇంతవరకు బీసీ రిజర్వేషన్ల బిల్లు పార్లమెంటులో ఆమోదించలేదని తక్షణమే ఈ బడ్జెట్ పార్లమెంట్ సమస్యలలో బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ తరపున పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రైవేటు బిల్లును ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంటింటి లెక్కింపులో బీసీ కుటుంబాల లెక్కింపు బీసీ రిజర్వేషన్ల పెంపు పోయి జరుగుతున్న ఈ భారీ ధర్నాకు దేశంలోని 29 రాష్ట్రాల నుండి బీసీలంతా పెద్ద ఎత్తున కదిలి వచ్చి విజయవంతం చేయాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

# సింగరేణిని రాజకీయ కమీషన్లకు అడ్డాగా మార్చితే చూస్తూ ఊరుకోం

**- బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు సింగరేణి ఓబీ టెండర్లలో కాంగ్రెస్ సిండికేట్ గుట్టు రట్టయిందని విమర్శ శ్రీరాంపూర్ టెండర్ పరిణామాలను ఉదహరించిన హరీష్ రావు**

సింగరేణి ఓవర్ బర్డెన్ (ఓబి) టెండర్లలో రేవంత్ రెడ్డి సర్కార్ సాగిస్తున్న దోపిడీని ఆధారాలతో సహా బట్టబయలు చేసి.. 'సైట్ విజిట్ సర్టిఫికెట్ ముసుగులో కాంట్రాక్టర్ల రింగ్ ఏర్పాటు చేసి, తెలంగాణ ప్రజల ఆ సింగరేణిని ఎలా లూటీ చేస్తున్నారో బీఆర్ఎస్ పోరాటంతో కాంగ్రెస్ గుట్టు రట్టయిందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. బీఆర్ఎస్ అడుగడుగునా నిలదీయడంతోనే శ్రీరాంపూర్ ఎస్ఆర్పి ఓసీ -2 టెండర్ ఫైనాన్షియల్ బిడ్ల అసలు బాగోతం బయటపడిందని టెక్నికల్ బిడ్ అయిన తర్వాత కూడా ఫైనాన్షియల్ బిడ్ ను దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏడుసార్లు ఎందుకు వాయిదా వేశారని నిలదీసి సింగరేణి కార్మిక లోకాన్ని బీఆర్ఎస్ పార్టీ చైతన్యపరిచిందన్నారు. ఆ నిరంతర ఒత్తిడికి తలొగ్గి, ఎట్టకేలకు సిండికేట్ ప్రమేయం లేకుండా పారదర్శకంగా బిడ్లు తెరిచేసరికి.. ఈ టెండర్ ఏకంగా మైనస్ 12 శాతం (-12%) కు క్లోజ్ అయిందన్నారు. ఈ మేరకు హరీశ్ రావు ఆదివారం ఓ ప్రటన విడుదల చేశారు. కొత్త నిబంధనలు తెచ్చాక సింగరేణిలో నమోదైన తొలి నెగటివ్ బిడ్ ఇదేనని ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డి సిండికేట్ ను బద్దలు కొడితే అసలైన పోటీ ఎలా ఉంటుందో, ధరలు ఎలా దిగి వస్తాయో ఈ ఒక్క టెండర్ నిరూపించిందన్నారు. గతంలో సింగరేణిలో ఓబి టెండర్లు పారదర్శకంగా ఆన్లైన్లో జరిగేవని అప్పట్లో - 7% నుంచి -20% తక్కువకే పనులు పూర్తయ్యి, సంస్థకు వందలాది కోట్లు ఆదా అయ్యేవని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి కనుసన్నల్లో ఈ దోపిడీకి స్కెచ్ గీశారని ఆరోపించారు. ఆన్లైన్ బెండర్ల పారదర్శకతను దెబ్బతీయడానికే కావాలని సైట్ విజిట్ సర్టిఫికెట్' నిబంధన తెచ్చారని హరీశ్ రావు తెలిపారు. టెండర్ వేయకముందే అధికారుల దగ్గర ఈ సర్టిఫికెట్ తీసుకోవాలనే నిబంధన పెట్టడం వెనుక ఉన్న కుట్ర ఏంటంటే..

# 5 ఎకరాలలో సేవాలాల్ మహారాజ్ గుడి స్థాపన చేయాలి.

మేకార్తి దినపత్రిక మార్చి 9 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సుమారు 5 ఎకరాలలో సేవాలాల్ మహారాజ్ గుడి స్థాపన చేయాలి, విషునూర్ దేశ్ ముక్ దొరకు వ్యతిరేకంగా,రైతాంగం సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరజీవి కామ్రేడ్ జాటోత్ టాను నాయక్ విగ్రహాన్ని లక్ష్మీ దేవి పల్లి మండలం ,ఇల్లందు క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేయాలి .ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,జి.యల్.ఎస్.జేఏసి చైర్మన్ అధికారికంగా కొత్తగూడెం నియోజకవర్గంలో సేవాలాల్ మహారాజ్ నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ భోగ్ భండారో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,టిజిటిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, జి ఎల్ ఎస్ జేఏసీ చైర్మన్ పాల్గొని మాట్లాడుతూ సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ శాఖాహారి,బాల బ్రహ్మచారి శివ అవతారి అని,బంజారా సమాజానికి ముఖ ద్వారం అని అన్నారు.యావత్ భారత దేశంలో సుమారు 15 కోట్ల బంజారా జాతి బిడ్డలు ఆరాధించే ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సుమారు 5 ఎకరాలలో సేవాలాల్ మహారాజ్ గుడి స్థాపన చేసి బంజారా సమాజానికి అంకితం ఇవ్వాలని ,అదే విషునూర్ దేశ్ ముక్ దొరకు వ్యతిరేకంగా,రైతాంగం సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరజీవి కామ్రేడ్ జాటోత్ టాను నాయక్ విగ్రహాన్ని లక్ష్మీ దేవి పల్లి మండలం ,ఇల్లందు క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ని కోరారు. ఎమ్మెల్యే సాంబశివరావు సానుకూలంగా స్పందించారని అన్నారు .మద్దిమడుగుతో పాటు రాజధాని హైదరాబాద్ నడిబొడ్డులో 10 ఎకరాల విస్తీర్ణంలో సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.లంబాడీ జనాబా అత్యధికం ఉన్న జిల్లా కేంద్రాలలో సుమారు 5 ఎకరాలలో గుడి నిర్మాణం చేపట్టాలని కోరారు.రాష్ట్ర సచివాలయం ముందు సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని,కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ముందు కూడా విగ్రహ ఏర్పాటు చేసేలా పార్లమెంట్ సభ్యులు చొరవ తీసుకోవాలని కోరారు.15 కోట్ల మంది మాట్లాడే గోర్ బోలి భాషను కేంద్ర ప్రభుత్వం 8 వ షెడ్యూల్ లో చేర్చేలా అన్ని రాష్ట్రాల పక్షాన వత్తిడి తేవాలని కోరారు.షెడ్యూల్ ఏరియా ప్రాంత గిరిజనుల కోసం జిఓ 3 స్థానంలో ప్రత్యక జిఓ ను తెచ్చేలా అసెంబ్లీ తీర్మానశీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్,భద్రాద్రి జిల్లా సిపిఐ సెక్రటరీ షాబిర్ పాషా,డిప్యూటీ మేయర్ లలిత కుమారి,ఏఓ గన్యా నాయక్, జి ఎల్ ఎస్ జేఏసీ సెక్రటరీ జనరల్ బానోత్ రమేష్,వైస్ చైర్మన్ లావుద్య ప్రసాద్,హాతీరామ్,భట్టు జంకిలాల్.జి.దేవీలాల్,వీరు నాయక్ ,జనరల్ సెక్రటరీ లు ధరావత్ సురేష్,దుర్గా ప్రసాద్,హరి నాయక్,మూడ్ బాలు,జర్పుల బాలు (బ్లేడ్ డోనర్),సక్రు,మీడియా సెక్రటరీలుబి.పూర్ణ ,బి.నాగరాజు,డి.నాగరాజు,రాజు,డిఎస్. ఉపేందర్,జర్పుల ఉపేందర్ బంజారాపూజారిలు,సాధువులు బానోత్ భోజ్యా నాయక్,గణేష్ స్,శంకర్ సాధు.రాములు సాదు,రమేష్ రాథోడ్,వీరు నాయక్,కార్పొరేటర్లు బీఎస్ రావు,స్వప్న,రాంబాబు,బాలు,వీరన్న,రావ ందాస్,బన్సీలాల్,సీతారాం,రవికుమార్,భ రత్, కుశ,ఇస్లావత్ అనిల్.బాబూలాల్,బానోత్ రాములు,జయరాం,అశోక్,కాన్షీరాం,మో హన్ భట్టు హుస్సేన్,కోటి ,కృష్ణ, భద్రు కుల ఉద్యోగ ఉపాధ్యాయ సంఘ నాయకులు వివిధ పార్టీ నాయకులు,సర్పంచ్ లు కార్పొరేటర్ లు మహిళాలు పాల్గొన్నారు.



# వెంటనే పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

– పి సి ఎం జిల్లా కార్యదర్శి ముశశీ రమేష్

మేకార్తి దినపత్రిక, మార్చ్ 09 ప్రతినిధి

దేశం కోసం ధర్మం కోసం అంటూ పేద ప్రజలపై ధరల భారం మోపి ఆదాని అంబానీ లకు లాభం చేయడం నరేంద్ర మోడీ గారి విధానం ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ తగ్గించాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోషం రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు గతంలో యూపీఏ ప్రభుత్వం హాయంలో 50 రూపాయలు వంట గ్యాస్ ధర పెంచితే ఎన్నికల ప్రచారంలో నరేంద్ర మోడీ లబోదివ మొత్తుకుంటూ 50 రూపాయలు సిలిండర్ ధర పెంచితే పేద ప్రజలు ఎట్లా బతకాలి ఎన్నికలలో ప్రచారం చేస్తూ ఓటు వేసే ప్రతి ఒక్కరూ సిలిండర్కు మొక్కి కాంగ్రెస్కు వ్యతిరేకంగాఓటు వేయాలని అన్నటువంటి నరేంద్ర మోడీ ఈరోజు సిలిండర్ ధర వెయ్యి రూపాయల పైచిలుకు పెంచితే ప్రజలపై భారాలు పడవ దేశం కోసం ధర్మం కోసం అని చెప్పుకుంటూ ప్రజలను మభ్యపెడుతూ దేశంలో ఉన్నటువంటి ప్రజల సంపాదన దోచుకొని ఆదాని అంబానీలకు అప్పజెప్పడమేనా నీ ధర్మం రోజు.కష్టం చేసుకునే వారి వేతనాలు ఒకపక్క పడిపోతుంటే ధరలు మాత్రం విపరీతంగా పెరిగి ఆకాశానికి అంటుకుంటున్నాయి పేద ప్రజలు బతకలేని పరిస్థితి ఏర్పడుతుంది పెరిగిన ధరల వలన వచ్చే ఆదాయం సరిపోక ఆర్థిక ఇబ్బందులతో అప్పులపాలై కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇవేమీ పట్టించుకోకుండా కేవలం బడా పెట్టుబడిదారులకు లాభం చేకూర్చే విధంగా నిర్ణయాలు చేస్తూ ప్రజా సమస్యలను పక్కదో పట్టించే విధంగా ప్రజల మధ్య చిచ్చులు రేపుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటుంది బిజెపి ప్రజలను ఎక్కువ రోజులు మోసం చేయలేరు ప్రజలు తిరగబడే సమయం ఆసన్నమైంది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజలపై ద్వారాలు వేయకుండా ధరలపై నియంత్రణ నుంచి పెంచిన ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటే ఎల్లారెడ్డి జవ్వాజి విమల జిల్లా కమిటీ నాయకులు శ్రీరాముల.రమేష్ చంద్ర. సిపిఎం జిల్లా నాయకులు మిట్టపల్లి రాజమల్లు ఎలిగేటి రాజశేఖర్ సిరిమల్లె సత్యం. మిగతా రవి.బెజగం సురేష్. ఆడెపురజిత. కుమ్మరి కుంట కిషన్. జిందం కమలాకర్. కోలా శ్రీనివాస్.స్వర్గం శేఖర్. శ్రీరాముల కవిత తదితరులు పాల్గొన్నారు.



# ఈ -వేస్ట్ వల్ల పర్యావరణానికి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

– జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

మేకార్తి దినపత్రిక మార్చి9 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ

ఈ--వేస్ట్ వల్ల పర్యావరణానికి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులకు సూచించారు. జనగామ మండలంలోని శామీర్ పేట గ్రామ పంచాయతీ పరిధిలో గల డీఆర్సీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా డ్రై వేస్ట్ కలెక్షన్ సెంటర్లో జరుగుతున్న కార్యకలాపాలను పరిశీలించారు. కేంద్రంలో సేకరించిన పొడి చెత్త వర్గీకరణ, నిల్వ విధానం, రికార్డుల నిర్వహణను తనిఖీ చేసి, అందుకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి సక్రమంగా సేకరించాలని, ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను వర్గీకరించి పునర్వినియోగానికి పంపాలని కలెక్టర్ సూచించారు. అలాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, కార్మికులు భద్రతా పరికరాలు ఉపయోగించాలని ఆదేశించారు. స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంచి ప్రతి ఇంటి నుంచి చెత్తను సరిగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.అదే విధంగా కేంద్రంలో సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలు (ఈ--వేస్ట్) ఎలా సేకరిస్తున్నారు, వాటిని ఎలా వర్గీకరిస్తున్నారు అనే విషయాలపై ఆరా తీశారు. ప్రజల్లో ఈ-వేస్ట్ సేకరణపై అవగాహన కల్పించి, వాటిని సాధారణ చెత్తతో కలపకుండా ప్రత్యేకంగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ వసంత, డీఎల్పీఓ వెంకట్ రెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, ఎంపిడిఓ సంపత్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడ గొండ కృష్ణ రెడ్డి,సీనియర్ నాయకులు బల్నే సుధాకర్,కంసాని భాస్కర్ రెడ్డి,బత్తుల లక్ష్మీనారాయణ,సాదం జంపన్న,తాండ్ర ప్రవీణ్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీపీఎస్ శభాష్ గూడెం లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99

మేకార్తి దినపత్రిక మార్చి 9 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

తెలంగాణ ప్రభుత్వం యొక్క ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక 99 లో భాగంగా మొదటి వారం (06.03.2026 నుండి 15.03.2026)లి – క్లీన్లినెస్ డ్రైవ్ (స్వచ్ఛతా కార్యక్రమం) ఎంపీపీఎస్ శభాష్ గూడెం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ మరాఠీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేరబోయిన శ్రీశైలం ఉపసర్పంచ్ బైండ్ల గోపాల స్వామి , ఉపాధ్యాయులు పత్తిపాక మోహన్ బాబు, సోమరపు రేణుక, బండకింది స్వప్న,మరియు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు బండకిందిరాజశేఖర్,స్కావెంజర్ మేకల రాణి,పారిశుద్య కార్మికులు బాలకృష్ణ, అండాలు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

– కలెక్టర్ గరిమ అగ్రవాల్

మేకార్తి దినపత్రిక, మార్చి- 09 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో వివిధ క్రీడలు, రక్షణ, పలు రంగాల్లో మహిళలు సాధించిన విజయాలను కీర్తిస్తూ చంద్రంపేటకు చెందిన వెల్ది రేఖ మూడు నెలల పాటు శ్రమించి రూపొందించిన నారీశక్తి చీరను కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం(టీడీఎఫ్) ఆద్వర్యంలో వనిత చేయూత.. మహిళా సాధికారత కింద ముస్తాబాద్ మండలానికి చెందిన మహిళలకు కుట్టు శిక్షణ అందించి.. వారికి సర్టిఫికెట్లు, కుట్టు మెషిన్లు కలెక్టర్ చేతుల మీదుగా అపెరల్ పార్క్ లో అందజేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కుట్టు శిక్షణ పొందిన మహిళలు నేర్చుకున్న మెళకువలు ఉపాధి పొందడంలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ గీత, చేనేత జౌళి శాఖ ఏడీ సంతోష్, టీడీఎఫ్ అధ్యక్షుడు మట్టా రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవం.

మేకార్తి దినపత్రిక మార్చి 9 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చుంచనకోట గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ గొర్రె శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో ఉన్నటువంటి, అంగన్వాడి టీచర్స్, ఆశా వర్కర్స్, ఏఎన్ఎం, మహిళా వార్డ్ మెంబర్లను, గ్రామపంచాయతీ మహిళా సిబ్బందిని, శాలువాతో సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, అనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, శ్రమదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ , వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థాయి ఉద్యోగులు, మహిళలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని చెప్పడం జరిగింది.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్టీఆర్

మేకార్తి దినపత్రిక, మార్చ్ 09 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో ఇటీవల తాటి చెట్టు పైనుంచి ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందిన గీత కార్మికుడు సాయిలి కిషన్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.

ఈ విషాద ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఆయన, బాధిత కుటుంబ సభ్యులను నేరుగా కలిసి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మృతుడు కిషన్ గౌడ్ కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్న కేటీఆర్, వారిలో ధైర్యం నింపారు. కష్టకాలంలో పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ, కిషన్ గౌడ్ ఇద్దరు పిల్లల పేరుమీద చెరో లక్ష రూపాయల చొప్పున, మొత్తం రూ. 2 లక్షల రూపాయలను ఫిక్స్డ్ డిపాజిట్ చేయించారు. ఈ మేరకు డిపాజిట్ పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రెక్కాడితే గానీ డొక్కాడని గీత కార్మికుల జీవితాల్లో ఇలాంటి ప్రమాదాలు జరగడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందాల్సిన ఎక్స్‌గ్రేషియా మరియు ఇతర సహాయ సహకారాలు త్వరితగతిన అందేలా చూడాలని స్థానిక నాయకులను, అధికారులను ఆయన ఆదేశించారు.

# పచ్చదనం పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇద్దాం

– ప్రభాతబేరి కళాజాతలో సర్పంచ్ జంగని రవి

మేకార్తి దినపత్రిక మార్చి 9 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



కొమురవెల్లి మండలం మర్రి ముస్త్యాల గ్రామంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సమాచార పౌరసంబందాల శాఖ అధికారి బిజ్జురి రవికుమార్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళా బృందంచే ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పచ్చదనం పరిశుభ్రత పై పాటలు నాటికలతో ప్రజలకు అవగాహన కల్పించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ జంగని రవి మండల పరిషత్ అధికారి శ్రీనివాస్ వర్మ పాల్గొని మాట్లాడుతూ మన గ్రామాన్ని అందరి సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మనమందరం భాగస్వాములై ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామంలో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రత గ్రామంగా ఉంచాలని తడి చెత్త పొడి చెత్త వేరుచేసి గ్రామపంచాయతీ సంబంధించిన ట్రాక్టర్ కు అందించాలని ఇప్పుడు వేసవికాలం కాబట్టి నీటిని పొదుపుగా వాడుకోవాలని వృధాగా నీటిని మళ్లించొద్దని పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత అలవాటు చేసుకోవాలని పచ్చదనం పెంపొందించాలని ప్రజలను కోరారు,ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, వార్డు సభ్యులు,మరియు సారధి బృందం టీం లీడర్ పిల్లిట్ల శ్యాం సుందర్,సారధి కవి గాయకులు పిన్నింటి రత్నం, సనువాల కనకయ్య, పన్నీరు శ్రీనివాస్,గెంటే హరిప్రసాద్, పిన్నింటి ప్రకాష్,ఎల్ల సిద్దులు, తండ బిక్షపతి,రాచపల్లి శైలజ తదితరులు పాల్గొన్నారు,

# చీరల పంపిణీ.

మేకార్తి దినపత్రిక మార్చి 9 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల పట్టణ కేంద్రం మున్సిపాలిటీ పరిధి12 వార్డు లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా వార్డు కౌన్సిలర్ మహమ్మద్ షరీఫాబేగం ఖాజా ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఆధార్ కార్డు గుర్తింపు కార్డుతో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు గ్రూప్ తో సంబంధం లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ కమిషనర్ నాగేందర్ , సిఎలు మమత , లత ,మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 179 దరఖాస్తుల రాక కలెక్టర్ గరిమ అగ్రవాల్

**- ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దు**

మేకార్తి దినపత్రిక, మార్చి 09 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 179 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 53, గృహ నిర్మాణ శాఖకు 29, డీఆర్డీఓ - 20, సంక్షేమ శాఖకు - 14, జిల్లా పంచాయతీ కార్యాలయం, ఎండీ సెస్ - 12, ఉపాధి కల్పన శాఖ, వైద్య శాఖ, ఈఈ పీఆర్ కు చొప్పున - 04, పౌర సరఫరాల శాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు మూడు చొప్పున - 03, విద్యా శాఖ, ఈఈ ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, మిషన్ భగీరథకు రెండు చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, జిల్లా ప్రణాళిక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, ఎక్సైజు శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, డీపీఆర్ఓ, పశు సంవర్ధక శాఖ, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున వచ్చాయి. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి తదితరులు పాల్గొన్నారు.

# శాఖల వారీగా ప్రజావాణి దరఖాస్తుల సమీక్ష జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ప్రజావాణికి 352 దరఖాస్తులు

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి. మార్చ్ 09.



ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, శాఖల వారీగా సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ వెను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.వారి పరిధిలో లేని దరఖాస్తులను మరో శాఖకు బదిలీ చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తు పై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల పెండింగ్ అంశాన్ని సమీక్షిస్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్లో ఉంచవద్దని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం 352 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో వృద్ధులు, దివ్యాంగులు కూర్చున్న చోటకే వెళ్లి జిల్లా కలెక్టర్ వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, లక్ష్మి కిరణ్, ఆర్డిఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బోరు మోటర్ ప్రారంభం సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల..

మేకార్తి దినపత్రిక మార్చి 9గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామంలో సోమవారం ఒకటవ వార్డు పదో వార్డులలో ప్రజలకు దాహం తీర్చడానికి బోరు మోటర్ ను ప్రారంభించిన సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల. ఉప సర్పంచ్ భాస్కర్. పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ .వార్డు సభ్యులు శంకర్. రాములు. అంజయ్య. శ్రీను. దేవయ్య. నాయకులు చంద్రం రాజేష్ బాలమల్లేశం.గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# నియోజకవర్గం మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

మేకార్తి దినపత్రిక మార్చ్ 09 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..వేములవాడ అర్బన్ మండలంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పర్యటించారు..వేములవాడ అర్బన్ మండలం అనుపురం మారుపాక చీర్లవంచ గుర్రవానిపల్లి, కోడుముంజ గ్రామాల్లో 50 లక్షలతో ఐదు మహిళా సమైక్య సంఘం నిర్మాణానికి విప్ శంకుస్థాపన చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్నాయని తెలిపారు.మహిళలు సాధికారత సాధించే వరకు ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉంటుందన్నారు. మహిళలు వారి కాళ్ల మీద వారు నిలబడేలా.. ఆర్థికంగా నిలబెడుతూ వ్యాపార రంగంలో నిలదొక్కుకునేలా చర్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని అందులో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని సంకల్పించారని తెలిపారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి మహిళా తల్లులను లక్ష అధికారులు చేయాలని పావలా వడ్డీ రుణాలు అందించి మహిళా సంఘాలకు బలమైన ఊతమిచ్చారని గుర్తు చేశారు. మహిళలను లక్ష్యాధికారులుగా తీర్చిదిద్దాలని ఆయన సంకల్పించారని తెలిపారు. అయితే గత ప్రభుత్వం మహిళా సంఘాలను పట్టించుకోకుండా, సభ్యులను కేవలం సమావేశాలకు మాత్రమే పరిమితం చేసిందని విమర్శించారు.ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో మహిళా సంఘాలపై ప్రత్యేక దృష్టి సారించామని, ఇప్పటి వరకు మూడు సార్లు మహిళా సంఘాలు చెల్లించిన వడ్డీ మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. మహిళల సాధికారత కోసం మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మి పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించే పథకం వంటి కార్యక్రమాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.

# సెస్ కార్మికుల 72 గంటల విధుల బహిష్కరణ పై నిరసన

మేకార్తి దినపత్రిక, మార్చ్ 09 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలువాల స్వామి 11వ తేదీ ఉదయం 6 గంటల నుండి 14వ తేదీ ఉదయం 6 వరకు సెస్ కార్మికులు చేస్తున్న విధుల బహిష్కరణ నిరసన కార్యక్రమానికి సిరిసిల్ల జిల్లా ప్రజలు సహకరించాలి తేదీ 11/03/2026 బుధవారం రోజున ఉదయం 06 గంటల నుండి 14/03/2026 నాడు ఉదయం 06:00 గంటల వరకు సెస్ కార్మికులు విధులను బహిష్కరిస్తున్నట్లు నిరసనలు తెలియజేశారు. సెస్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో యాజమాన్యం మరియు పాలకవర్గం మొండి వైఖరిని ప్రదర్శిస్తుంది అని అన్నారు. వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే లకు, సిరిసిల్ల జిల్లా లో ఉన్న ప్రతి గ్రామ సర్పంచ్ లకు మరియు సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్మన్ లకు మరియు సెస్ చైర్మన్ , ఎండి , డైరెక్టర్లకు మరియు సెస్ ప్రతినిధులకు అందరికీ 72 గంటలు విధులు బహిష్కరన నిరసన కార్యక్రమం మెమొరండాలు అందివ్వడం జరిగింది.సెస్ కార్మికుల సమస్యలపైన పలు దఫాలుగా చైర్మన్, ఎండి మరియు కమిషనర్, కలెక్టరేట్ లకు లెటర్ ఇచ్చిన సమస్యలకు పరిష్కరించక పోవడంతో 72 గంటలు విధులు బహిష్కరన



చేపట్టబోతున్నమని తెలియజేశారు.సిరిసిల్ల జిల్లాలో ఉన్న ప్రజలు,పవర్లూమ్స్, రైతులు, వినియోగదారులు మరియు వ్యాపారస్తులు ప్రతి ఒక్కరు సహకరించగలరని కోరారు.72 గంటల విధుల బహిష్కరణ నిరసన కార్యక్రమంలో ఏదైనా జరిగితే దానికి పూర్తి బాధ్యత ఎండి మరియు పాలకవర్గం భరించాల్సి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సంతోష్ నాయక్ కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్,శివ తదితరులు పాల్గొనారు.

# “ఎల్ ఎస్ ఆర్ డబ్ల్యు” నైపుణ్యాలతో ఆంగ్ల భాషలో అద్భుత అవకాశాలు

మేకార్తి దినపత్రిక మార్చు 9 గంభీరావుపేట మండలం రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ఆంగ్ల భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఎల్ ఎస్ ఆర్ డబ్ల్యు అంశంపై విస్తరణ ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి వాగ్దేవి డిగ్రీ కళాశాల ఆంగ్ల విభాగ ఉపన్యాసకులు బి. రాజు ముఖ్య వక్తగా పాల్గొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డాక్టర్ యెలగొండ అంజనేయులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్, డిపార్ట్మెంట్



ఇంచార్జ్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా బి. రాజు మాట్లాడుతూ ఆంగ్ల భాషను సమర్థవంతంగా నేర్చుకోవడానికి ఎల్ ఎస్ ఆర్ డబ్ల్యు అనే నాలుగు ప్రధాన నైపుణ్యాలు ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజూ చదవడం, వినడం, మాట్లాడడం మరియు రాయడం వంటి అలవాట్లను పెంపొందించుకోవడం ద్వారా ఆంగ్ల భాషపై పట్టు సాధించవచ్చని సూచించారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలను పొందడానికి కమ్యూనికేషన్ నైపుణ్యాలు ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. డాక్టర్ యెలగొండ . అంజనేయులు కూడా విద్యార్థులు భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఆంగ్ల అధ్యాపకురాలు డి. రమ్య, వాణి, డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆది విష్ణు, మనోహర్, శ్రీనివాస్, సుచరణ్, భిక్షమయ్య, దీపిక, జగనాథం అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలి

**- ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి**
**- నిరుపయోగ వస్తువులు, చెత్తాచెదారం తొలగించాలి**
**- పెండింగ్ ఫైళ్లు పరిష్కరించాలి**
**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

మేకార్తి దినపత్రిక మార్చి - 09 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక లో 99 రోజుల కార్యక్రమాల అమలుపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ఆయా శాఖల అధికారులతో సోమవారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ప్రతి జిల్లా కార్యాలయం, సిరిసిల్ల, వేములవాడ, ఆయా ప్రాంతాల్లోని జిల్లా కార్యాలయాలు, మున్సిపల్, తహసీల్, ఎంపీడీఓ కార్యాలయాల్లో స్వచ్ఛత.. పరిశుభ్రత పనులు పక్కాగా చేయాలని, ఆయా శాఖల అధికారులు, మండల అధికారులు పెండింగ్ ఫైళ్లు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి కార్యాలయంలో నిరుపయోగ వస్తువులు, చెత్తాచెదారం ఉండకూడదని స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలతోనే సమాజ అభివృద్ధి వారికి అవకాశమిస్తే అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తారు

- ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- మంత్రి సీతక్కతో కలిసి.. ద్వాక్రా మహిళల హెల్త్ ప్రొఫైలింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి
- వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ పోర్టల్ ఆవిష్కరణ
- నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా HPV వ్యాక్సినేషన్



మేకార్తి దినపత్రిక

హైదరాబాద్, ఆదివాసీ భవన్: మహిళలకు అవకాశం ఇస్తే అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తారని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఒక మహిళ చదువుకుంటే ఒక తరమే ముందుకు వెళుతుందని, మహిళలకు ప్రాధాన్యం ఇచ్చే సమాజమే నిజమైన అభివృద్ధి చెందిన సమాజం అని మంత్రి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని ఆదివాసీ భవన్‌లో ఆదివారం జరిగిన వేడుకల్లో మంత్రి సీతక్కతో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆదివాసీ భవన్‌లో ఏర్పాటు చేసిన దయాగ్నస్టిక్, హెచ్‌పీవీ వ్యాక్సినేషన్, ఫీడింగ్ కియోస్క్ స్టాళ్లను మంత్రులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అక్కడున్న మహిళలు, బాలికలతో ఆత్మీయంగా ముచ్చటించి వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆడిటోరియంలో మహిళల ఆరోగ్య పరీక్షలు, క్యాన్సర్ టీకాలపై రూపొందించిన షార్ట్ వీడియోస్‌ను ప్రదర్శించారు. ఉద్యోగ రీత్యా వేరే ప్రాంతాల్లో ఉండే మహిళల భద్రత, వసతి కోసం ప్రత్యేకంగా రూపొందించిన వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ఆన్‌లైన్ బుకింగ్ పోర్టల్‌ను, సెర్ప్ గతేడాది సాధించిన విజయాలకు సంబంధించిన బుక్‌లెట్‌ను మంత్రులు ఆవిష్కరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా సంఘాల సభ్యులను మంత్రులు సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. మహిళలు ఎదగడానికి ఆకాశమే హద్దని, అవకాశం ఇస్తే వారు అసాధ్యాన్ని కూడా సాధిస్తారని కొనియాడారు. మహిళా సాధికారత కేవలం సంక్షేమ నినాదం కాదని, అది దేశ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ఈ లక్ష్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. మహిళా ప్రయాణికులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా శక్తికి గుర్తింపుగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ వంటి పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం.. మహిళా సంఘాలకు రికార్డు స్థాయిలో రుణాలు మంజూరు చేయడంతో పాటు, సుమారు రూ.1,200 కోట్ల వడ్డీ రాయితీని అందించిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మహిళలు ఆర్థికంగానే కాదు, ఆరోగ్యంగానూ బలంగా ఉండాలనే ఉద్దేశంతో వారి కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ద్వాక్రా మహిళల కోసం ఉచిత హెల్త్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. రాష్ట్రంలోని 32 జిల్లాల్లో ఉన్న 4.37 లక్షల స్వయం సహాయక సంఘాల్లోని దాదాపు 46 లక్షల మంది మహిళలకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని మంత్రి వెల్లడించారు. సెర్ప్ సహకారంతో మహిళలను సమీప పీహెచ్‌సీలకు తీసుకెళ్లి బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి 30 రకాల కీలక పరీక్షలు ఉచితంగా చేయిస్తున్నామన్నారు. ఆరోగ్య పరీక్షల అనంతరం ప్రతి మహిళకు క్యూఆర్ కోడ్‌తో కూడిన డిజిటల్ హెల్త్ రికార్డును సృష్టించి, వ-నవీxూ పోర్టల్‌లో భద్రపరుస్తారని మంత్రి వెల్లడించారు. దీనివల్ల భవిష్యత్తులో వారి ఆరోగ్య సమస్యలను సులభంగా గుర్తించి చికిత్స అందించవచ్చని మంత్రి వివరించారు. మన దేశంలో మహిళల్లో రొమ్ము క్యాన్సర్ తర్వాత అత్యధికంగా వేధిస్తున్న సర్వైకల్ (గర్భాశయ ముఖ ద్వార) క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని మంత్రి తెలిపారు. తెలంగాణలో ఏటా సుమారు 3,200 సర్వికల్ క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని, దీని నివారణకు హెచ్‌పీవీ (న్యూ౦) టీకా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. 14 ఏళ్లు నిండిన సుమారు 4లక్షల మంది బాలికలకు ఈ టీకా వేయనున్నారు. బయట మార్కెట్లో రూ.3 వేల నుంచి రూ.4 వేల విలువ చేసే గార్డాసిల్-4 టీకాను ప్రభుత్వ ఆసుపత్రుల్లో (జిల్లా ఆసుపత్రులు) కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఉచితంగా అందిస్తున్నట్లు ప్రకటించారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు దృష్ట్యా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలు ఆరోగ్యంగా, ఆర్థికంగా ఉన్నప్పుడే కుటుంబం, సమాజం బాగుంటాయని, ఆ దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మంత్రి హామి ఇచ్చారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనితా రామచంద్రన్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ డిపో మహిళా ఉద్యోగిని ఘనంగా సత్కరించిన ఆర్టీసీ

- ఏళ్లుగా ఉత్తమ సేవలకు అవార్డులు అందుకుంటున్న విజయకు అభినందనలు

మేకార్తి దినపత్రిక



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హుజూరాబాద్ డిపోలో మహిళా ఉద్యోగిని ఘనంగా సత్కరించారు. సంస్థ అభివృద్ధి కోసం, కుటుంబ బాధ్యతలను సమన్వయం చేస్తూ కర్తవ్యనిష్ఠతో విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉద్యోగుల పాత్ర ఎంతో స్ఫూర్తిదాయకమని డిపో మేనేజర్ తెలిపారు. ఈ సందర్భంగా హుజూరాబాద్--2 యూనిట్‌కు చెందిన ఉద్యోగిని విజయ (ఎంప్లాయి నం. 322925)ను అభినందన పత్రంతో సత్కరించారు. గత కొన్ని సంవత్సరాలుగా విధుల్లో క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేస్తూ సంస్థకు విశేష సేవలందిస్తున్న ఆమె అనేకసార్లు ఉత్తమ సేవలకుగాను ప్రశంసలు, అవార్డులు అందుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కష్టపడి పనిచేస్తూ సహచరులకు ఆదర్శంగా నిలుస్తున్న విజయ వంటి మహిళా ఉద్యోగులు సంస్థకు గర్వకారణమని తెలిపారు. కాలచక్ర గమనంలో సంస్థ ప్రగతికి తన సేవలను నిరంతరం అందిస్తూ మానసిక ధైర్యంతో బాధ్యతలు నిర్వర్తిస్తున్నందుకు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే అంకితభావంతో విధులు నిర్వహిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించినా డా.పెసరు విజయ్ చందర్ రెడ్డి

మేకార్తి దినపత్రిక



బీజేపీ మాజీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ కుమార్తె వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జీ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి,ఈ సందర్భంగా వధూవరులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షుతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాధారాపు శివకుమార్,ములక ప్రసాద్,బిల్లా రమేష్,వర్మ తదితరులు పాల్గొన్నారు

# మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి.

- మహిళలు పనిచేసే ప్రాంతాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి.
- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గా భవాని.

మేకార్తి దినపత్రిక

కొత్తగూడెం (08-03-2026) న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయం టీచర్స్ భవన్ లో జిల్లా కార్యదర్శి ఎం పద్మారాణి గారి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ చైతన్య సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీమతి చావా దుర్గ భవాని గారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ నేడు అన్ని రంగాలలో ముందుకెళ్తున్నప్పటికీ ఇంకా మహిళలు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని, సోషల్ మీడియా రూపంలో మహిళలు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలలో ప్రధానంగా వారు పనిచేసే ప్రాంతాలలో సరైన సౌకర్యాలు లేక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మహిళ అక్రమ రవాణా వంటి అనేక దాడులు ఇంకా మహిళలపై జరుగుతున్నాయి. వాటిని కట్టడి చేయడం కొరకు కఠిన తరమైన చట్టాలను చేయాలని కోరారు. బయట మహిళా చైతన్యం కలిగించేలా కార్యక్రమాలను ప్రభుత్వాలు రూపొందించాలని కోరారు. ఈ మహిళా



చైతన్య సదస్సులో జిల్లా ఉమ్మడి పరీక్షల కార్యదర్శి నీరజ , కొత్తగూడెం ఎంఈఓ మధురవాణి , సుజాతనగర్ ఎంఈఓ లీలా కూడా సదస్సులో పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ మహిళా చైతన్యం పెరగాలని, సమాజంలో మహిళ పాత్ర చాలా గొప్పదని తెలిపారు. ఈ సమస్యలు ప్రభుత్వ వైద్యశాల ఆర్థోపెడిక్ వైద్యులు వైస్ శ్రావణి గారు మాట్లాడుతూ ఎముకలకు సంబంధించిన సమస్యలు రాకుండా ఉండడానికి తీసుకోవలసిన ఆహారం వంటి విషయాలను వివరించారు. ఈ సదస్సు సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. గెలుపొందిన విజేతలకు బహుమతులు హాజరైన అతిథుల చేత అందించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్ కృష్ణ, మహిళా ఉపాధ్యాయులు జానకి, వెంకటమ్మ, స్వర్ణలత, పద్మ, వసుంధర, భవాని, తులసి, వాలమ్మ, ఆర్ నాగ జ్యోతి, వెంకటమ్మ,రజియా బేగం,జిల్లా ఉపాధ్యక్షులు ఎం రాజయ్య,జిల్లా కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు, జిల్లా ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ డి దాసు, మండల బాధ్యులు రాందాస్, జి నాగేశ్వరావు, లక్ష్మణ్, ఎన్. కిరణ్,రాజారావు, లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అబ్దుల్ రహీంను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం ..



మేకార్తి దినపత్రిక మార్చి 9 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ఎస్ ఎస్ కేబుల్ రిపోర్టర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ రహీం గారిని మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం పరామర్శించారు ఇటీవల అబ్దుల్ రహీం కంటి ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలుసుకొని తన ఇంటికి వెళ్లి పరామర్శించారు, తదితరులు పాల్గొన్నారు

# జహీరాబాద్ నిమ్జ్‌లో హ్యుందాయ్ మోటార్ ప్రాజెక్టు

మేకార్తి దినపత్రిక

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రాంతం పారిశ్రామికంగా మరో భారీ అడుగు వేస్తోంది. జాతీయ మరియు అంతర్జాతీయ తయారీ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న నిమ్జ్ ప్రాజెక్టులో హ్యుందాయ్ మోటార్ కంపెనీ (ఈవీ ఆటోమోటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) తన ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి సిద్ధమైంది. ఈ ప్రాజెక్టు కోసం హ్యుందాయ్ సంస్థ సుమారు రూ. 8,500 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. భూమి కేటాయింపు: తెలంగాణ ప్రభుత్వం గతంలోనే ఈ ప్రాజెక్టు కోసం



675 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ ప్లాంట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే సుమారు 4,000 మందికి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి లభించే అవకాశం ఉంది. అధికారుల పర్యవేక్షణ: శనివారం నాడు కంపెనీ ప్రతినిధుల బృందం నిమ్జ్ పరిధిలోని బర్దీపూర్, ఎల్గోయి, చిలేపల్లి గ్రామాల్లో తమకు కేటాయించిన భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ సహకారం మరియు ప్రాముఖ్యత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలోనే జహీరాబాద్ సభలో ఈ ప్రాజెక్టు గురించి కీలక ప్రకటన చేశారు. ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. దీనికి కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. త్వరలోనే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

**ప్రాజెక్టు ప్రభావం:**

ఈ ప్రాజెక్టు ద్వారా జహీరాబాద్ ప్రాంతం ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో కీలక కేంద్రంగా మారబోతోంది. స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవ్వడమే కాకుండా, అనుబంధ పరిశ్రమలు కూడా ఈ ప్రాంతానికి వచ్చే అవకాశం ఉంది. జహీరాబాద్ ఇంచార్జ్ నమస్తే ఇందూర్ రిపోర్టర్ కంపెనీ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు..

# ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్




మేకార్తీ దినపత్రిక మర్చి 9 విజయ్ మోహన్ రెడ్డి కరీంనగర్ రూరల్ రిపోర్టర్

ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమం సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని నిర్వహించిన క్రీడా పోటీలు విజయవంతంగా పూర్తైనా సందర్భంగా త్రిదా హోటల్ లొ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ తో 41వ డివిజన్ కోర్పరేటర్ హాజరై విజేతలకు బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# నూతన వధూవరులను ఆశీర్వదించినా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

మేకార్తి దినపత్రిక

మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే, మాజీ వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు మరియు ప్రస్తుతం తెలంగాణ బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ కుమార్తె వివాహానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు మరియు కుడా (కూడా) చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదివారం స్నేహ నగర్ ఎస్వీ కన్వెన్షన్ హాల్‌లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి,కుటుంబ సభ్యులతో ముచ్చటించారు.



# బాధిత కుటుంబాలకు భరోసా నిచ్చిన ఇనగాల

**- డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక



వరంగల్ 16వ డివిజన్ ధర్మారం గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మరియు గ్రామస్తుల కుటుంబాలను హన్మకొండ డీసీసీ అధ్యక్షులు,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదివారం ప్రత్యక్షంగా కలిసి పరామర్శించారు. మరణించిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.కుటుంబ సభ్యులతో మాట్లాడి,వారికి ధైర్యాన్ని చెప్పారు.పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాం అని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.ప్రభుత్వ పరంగా అందాల్సిన సాయం అందేలా కృషి చేస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, డివిజన్ ముఖ్య నేతలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

మేకార్తి దినపత్రిక

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలను, గ్రామమును శుభ్రపరుస్తున్న పారిశుధ్య సిబ్బందిని ఆదివారం దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సత్తుపల్లి కి చెందిన ప్రమీల దమ్మపేట పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి చీరలు పంపిణీ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మల్లారం రైతు వేదికలో జరుగుతున్న వార్డు సభ్యుల శిక్షణ తరగతులలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను, శిక్షణ నిర్వాహకులను దారా రమేష్ అధ్వర్యంలో వార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలతో పాటు, సమాజ సేవ లోను మహిళలు ముఖ్య భూమిక పోషిస్తున్నారని కొనియాడారు. మహిళల కృషి, త్యాగాలను స్మరించుకుంటూ, వారిలో స్ఫూర్తిని నింపే లా సన్మానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పానుగంటి లక్ష్మణ్ గౌడ్, చాట్ల శ్రీను, బత్తుల సాయి, ఉయ్యాల లక్ష్మీనారాయణ, ధర్మసోతు పద్మ, పసుమర్తి కుసుమాంబ, పూనెం పోలమ్మ, చిన్నశెట్టి నాగలక్ష్మి, బద్దె వెంకటలీల, దాసరోజు సరిత, గొర్రెపాటి బసవయ్య, పారిశుధ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.దమ్మపేట కోర్టు ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జడ్జి భవాని మాట్లాడుతూ సమాజ



గమనంలో మహిళల పాత్ర కీలకమని, చట్టాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా తమ హక్కులను కాపాడుకోవచ్చని సూచించారు. అనంతరం లయన్స్ క్లబ్ ప్రతినిధులు న్యాయమూర్తి భవానిను ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా కోర్టులో పనిచేస్తున్న మహిళా న్యాయవాదులను, మహిళ జర్నలిస్ట్ లను, ప్రభుత్వ మహిళ ఉద్యోగులు, సిబ్బందిని మరియు సామాజిక సేవకులను లయన్స్ క్లబ్ సభ్యులను శాలువ, పూలమాలలతో సత్కరించారు. మహిళల సేవలను గుర్తించి గౌరవించడం అభినందనీయమని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, అంకత ఉమామహేశ్వరరావు, మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్, రాసూరి వేణుగోపాలరావు, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, కాలం సంధ్యారాణి, పసుమర్తి రాంబద్రం, దారా రాము, అత్యం వెంకటేశ్వర్రావు, మహిళా జర్నలిస్టు నీలం రాజేశ్వరి, స్థానిక ప్రభుత్వ మహిళా ఉద్యోగులు వాసవి మహిళా సంఘ సభ్యులు కోర్టు సిబ్బంది మరియు మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది వ్యక్తి ఆత్మహత్య

మేకార్తి దినపత్రిక



మల్యాల మండల కేంద్రంలో విషాదం చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని విద్యానగర్ నివాసి అయిన రాయకొండ అశోక్ అనే వ్యక్తి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ?మృతుని తల్లి తెలిపిన వివరాల ప్రకారం.. అశోక్ తన భార్య సుజాతతో గత కొంతకాలంగా తరచూ గొడవలు పడుతుండేవాడు. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన అశోక్, తీవ్ర నిర్ణయం తీసుకుని ఇంట్లోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న మల్యాల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కీ.శేలు ఆకు మడుపుల రజనీకాంత్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తాం

**- ట్రస్ట్ చైర్మన్ ఆకుమడుపుల నరేంద్ర స్వరూప్**

మేకార్తి దినపత్రిక

కీ.శే.లు ఆకుమడుపుల రజనీకాంత్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని ట్రస్ట్ చైర్మన్ ఆకుమడుపుల నరేంద్ర స్వరూప్ తెలిపారు. తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ (ఎల్ఎండి కాలనీ) లో కరీంనగర్ జిల్లా స్వాతంత్ర సమరయోధుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థుల కోసం ఆదివారం రోజున కీ.శే.లు ఆకుమడుపుల రజనీకాంత్ సేవా ట్రస్ట్ 8 క్వింటాళ్ల బియ్యాన్ని పంపిణీ చేసింది. ఈ సందర్భంగా సేవా ట్రస్టు చైర్మన్ ఆకు మడుపుల నరేంద్ర స్వరూప్ , హనుమంతు , కల్లూరి సోమనాదం లు మాట్లాడుతూ
ఆకుమడుపుల రజనీకాంత్ జీవించి ఉన్న కాలంలో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాల కోసం తన వంతు చేయుతని చ్చారన్నారు . ఆపదల్లో, కష్టాల్లో ఉన్న ఎంతోమంది అభాగ్యులను, నిస్సహాయులను ఆదుకోవడానికి రజినీకాంత్ తగిన సహాయ సహకారాలు అందించారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. చిన్న వయసులో రజినీకాంత్ అకాల మరణం చెందడం బాధాకరమని , ఆయన మా కుటుంబం మధ్య లేకపోవడం ఎంతో వేదన



కలిగిస్తుందన్నారు. రజినీకాంత్ జీవితం చెరిగిపోని జ్ఞాపకం లాంటిదని , అందుకే ఆయన సేవ గుణం కొనసాగించాలనే ఆశయంతో, స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలనే సంకల్పంతో ట్రస్టును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయన్నారు. ప్రోగ్రాం అనంతరం ట్రస్టు సభ్యులు విద్యార్థులకు అన్న ప్రసాద వితరణ చేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సిబ్బందిని సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఆకు మడుపుల శ్రీనివాస్, ఆకుమడుపులసంధ్యారాణి-రజనీకాంత్, కొట్టాల శ్రీనివాస్, లక్ష్మీనారాయణ సోమనాదం కల్లూరి, టీఎన్జీవో నేతలు అంబటి నాగరాజు , పోలు కిషన్ , మహాత్మా నగర్ గ్రామ సర్పంచ్ పొన్నాల సంపత్, ఉప సర్పంచ్ కేతిరెడ్డి అంజిరెడ్డి , వార్డు సభ్యులు పొన్నాల తిరుపతి, మహిళా వార్డు సభ్యులు , మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ జిల్లాను మోడల్ సిటీగా తీర్చిదిద్దడమే ఇనగాల లక్ష్యం

మేకార్తి దినపత్రిక



హన్మకొండ జిల్లాను మోడల్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ మరియు కుడా వైస్ చైర్మన్ చాహత్ బాజ్ పాయ్ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తో కలిసి ఆదివారం నాడు దేవన్నపేట,గోపాలపూర్, ఉనికిచెర్ల మరియు ధర్మసాగర్ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ముఖ్యంగా “మా సిటీ” వెంచర్ మరియు దాని పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రాబోయే రోజుల్లో చేపట్టబోయే భారీ అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చించారు.ఫ్యూచర్ సిటీ హౌసింగ్: పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆధునిక వసతులతో కూడిన సిటీ హౌసింగ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించారు.క్రీడలు ఉ ఈకో పార్క్: యువత కోసం అత్యాధునిక స్పోర్ట్స్ హబ్ మరియు పర్యావరణ హితమైన ఈకో పార్క్ నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు.ధర్మసాగర్ అభివృద్ధి ధర్మసాగర్ పరిసరాలను పర్యాటక కేంద్రంగా మార్చేందుకు మరియు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మరియు పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులకు అందేలా చూడాలని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కుడా పీవో అజిత్ రెడ్డి మరియు రెవెన్యూ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సంఘటిత పోరాటాలకు సంకేతం ఐద్వా మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి

మేకార్తి దినపత్రిక

అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో కొత్తలంక పల్లి సుందరయ్య కాలనీలో జనరల్ బాడీ నిర్వహించారు ఐద్వా మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి మాట్లాడుతూ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం అనేది కేవలం శుభాకాంక్షలు బహుమతులతో ముగిసే రోజు కాదని ఇది కార్మిక మహిళల చరిత్రలో రక్తం చెమట ధైర్యం తెగువతో చెక్కబడిన పోరాట దినమని అన్నారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న శ్రమ దోపిడికి



వ్యతిరేకంగా సమాన హక్కుల కోసం రాజకీయ హక్కుల సాధన కోసం వీధుల్లోకి వచ్చి పోరాడిన మహిళల త్యాగాలను స్మరించుకునే రోజు ఇదని తెలిపారుప్రస్తుతం దేశంలో ఫాసిస్టు ధోరణులు పెరుగుతున్న నేపథ్యంలో మహిళా ఉద్యమాలు మరింత బలంగా రావాల్సిన అవసరం ఉందన్నారు గ్రామీణ పేద మహిళల జీవనాధారంగా ఉన్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగారుస్తూ మహిళల జీవనాధారాన్ని దెబ్బతీస్తోందని విమర్శించారు దేశవ్యాప్తంగా జరిగిన కార్మిక రైతు ప్రజా ఉద్యమాల్లో మహిళలు కీలక పాత్ర పోషించారని అదే స్ఫూర్తితో మహిళా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వంపై మహిళలు పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గుడిమెట్ల బాబు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చిరంజీవి ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు కంఠ సత్యం గొల్లమందల సరసమ్మ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

# పలు వివాహా మహోత్సవ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

మేకార్తి దినపత్రిక



జగిత్యాల జిల్లా వెలగటూరు మండలం స్తంభంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చల్లూరి రూపా రాణి రామ్ చందర్ గౌడ్ ల కుమారుడి వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మపురి ఆలయ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు అనంతరం ధర్మపురి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన ఎర్రం చంద్రయ్య చంద్రకళ లా కుతురు వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మపురి ఆలయ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు ఈ వివాహ మహోత్సవ వేడుకలలో జువ్వాడి వెంట జువ్వాడి అభిమానులు పొడేటి రవి భుజంగరావు బూరుగుపల్లి సర్పంచ్ స్తంభంపల్లి సర్పంచ్ భూ పల్లి రాజయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జువ్వాడి అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించు కోవాలి

**- ప్లే కార్డ్ లతో నిరసన**

మేకార్తి దినపత్రిక

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధర గృహ వినియోగం పై 60 రూపాయలు , కమర్షియల్ గ్యాస్ పైన 115 రూపాయలు పెంచడాన్ని నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ ఎదుట ప్లే కార్డ్ లతో ఆందోళన చేపట్టారు . ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కూషణ రాజన్న మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ యుద్ధ సమయంలో అనాలోచిత విధానం కారణంగానే గ్యాస్ ధరల పెంపు అని మండి మండిపడ్డారు .యుద్ధంలో మన ప్రభుత్వం ఇజ్రాయెల్ అమెరికాకు మద్దతు ఇవ్వడం ఫలితంగా ఇరాన్ మన చమురు ట్యాశీ కార్లను సముద్రంలో నిలిపి వేసిందన్నారు . దాని ఫలితమే గ్యాస్ పెరుగుదల అని మండిపడ్డారు. ఇరాన్ ఎప్పటి నుండో మన మిత్రదేశం అని గుర్తు చేశారు .మోడీ ప్రభుత్వం అమెరికా మెప్పుకోసం మన మిత్రదేశాలతో శతృత్వం పెంచుకుంటుందని అన్నారు . రష్యా నుండీ రోజుకు 20 లక్షల బ్యారెళ్ల ఆయిల్ దిగుమతి చేసుకునే ఒప్పందాన్ని అమెరికా వత్తిడితో 10 లక్షలకు కుదించు కున్నదని విమర్శించారు . అమెరికా దిగుమతి చేసుకోమంటే చేసుకోవడం ,వద్దు అంటే దిగుమతి చేసుకోక



పోవడం అనే విధానాన్ని మోడీ అవలంబించడం చూస్తుంటే మన దేశం అమెరికాకు వలస దేశమా అనే సందేహం కలుగక మానదు అన్నారు . మన దేశ సార్వభౌమత్వాన్ని మోడీ ప్రభుత్వం అమెరికా కు తాకట్టు పెట్టిందని అన్నారు . వెంటనే అలీన విదేశాంగ విధానంకు అనుగుణంగా మోడీ ప్రభుత్వం నడుచుకోవాలని హితవు పలికారు .సామాన్యుల ,మధ్యతరగతి ప్రజల నడ్డివిరిచే యుద్ధాలను ,విధానాలను ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో జూపీ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట.శ్రీనివాస్,దుర్గం, దినకర్ జిల్లా కమిటీ సభ్యులు టికానంద్,నాయకులు, కృష్ణమా చారి,సుధాకర్,రవి, రాజేందర్,ముంజం, హానీషా జీ తదితరులు పాల్గొన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com